بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 07.03.2025 (Telugu)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులు, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఉపదేశాల ఆధారంగా దుఆల ప్రాముఖ్యత, రమజాన్ సందర్భంగా జమాఅత్ సభ్యులకు విలువైన సూచనలు

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 07.03.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ۔ اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ نَسۡتَعِیۡنُ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَلَا الضَّآلِّیۡنَ۔

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం, అల్ బఖరహ్ అధ్యాయపు 187వ సూక్తి పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ పై సూక్తి అనువాదం తెలుపుతు ఇట్లు ఉపదేశించారు. నా గూర్చి నా దాసులు నిన్ను అడిగినప్పుడు (నీవిట్లనుము) "నేను మీ సమీపము నందే ఉన్నాను. నేను ఆరాధకుని ప్రార్థనను స్వీకరింతును. (ప్రార్థనలు చేయు) వారు సన్మార్గమును అవలంభించుటకు సావధానులై నా ఆదేశంను వినవలయును. నా యందు విశ్వాసం ఉంచవలయును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రమజాన్ ప్రారంభం కాగానే ఇది శుభముల నెల అయినందున నమాజుల వైపు శ్రద్ధ చూపవలెననే ఆలోచన వెంటనే కలుగుతుంది. అందుకే సాధారణంగా ప్రజలు మస్జిద్‌నకు అధికంగా వస్తుంటారు. మనం అల్లాహ్ తఆలా వైపు దృష్టి సారించాలని ప్రజలకు కనీసం ఈ రోజులలో దృష్టిం కలగడం కూడ అల్లాహ్ తఆలా శుభమే.

అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. రమజాన్ రోజులలో నేను నరక ద్వారములను మూసివేస్తాను, షైతాన్‌ను బంధిస్తాను, స్వర్గ ద్వారములను తెరుస్తాను. కేవలం రమజాన్‌లోనే ప్రార్థనలు చేయవలసిన అసవరమున్నదని దీని వలన ప్రజలు భావిస్తారు, ఇది తప్పుడు భావన. మీరు అల్లాహ్ తఆలా ప్రార్థనల ను తమ జీవితాల భాగముగా చేసుకోవాలనే ఉద్ధేశంతో ఇటు వైపు రమజాన్‌లో సూచించబడుతుంది. ఇలా చేయని యెడల కేవలం రమజాన్ ప్రార్థనలు ఎలాంటి ప్రయోజనం కలిగించవు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. విశ్వాస నిబంధనాలను పాటిస్తు పుణ్య లక్ష్యంతో రమజాన్‌లో రాత్రులకు నిద్రలేచి నమాజ్ చదివిన వ్యక్తి గత పాపములు క్షమించబడును. అల్లాహ్ తఆలా క్షమాగుణప్రపూర్ణుడు. సంవత్సరంలో ఒక వేల మీరు తప్పులకు పాల్పడినచో మీరు క్రొత్తగా ఇట్లు ప్రతిజ్ఞ చేసిన యెడల అనగా మీరు అల్లాహ్ తఆలా ప్రార్థనల హక్కును చెల్లించినవారైనచో, అల్లాహ్ తఆలా ఆదేశించిన విధంగా మీరు సత్కార్యాలను ఆచరించినచో అతడు ఎంతో కరుణతో మీ వైపు దృష్టి సారించును. ఈ సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. 'నా దాసులు నా గురించి నిన్ను అడిగినప్పుడు...' ఇక్కడ దాసులు అనగా దైవాభిమానులు. పదకొండు నెలల వరకు అభిమానం గుర్తుకు రాకుండా కేవలం ఒక్క నెలలో అభిమానంను చాటుకున్న వ్యక్తి అభిమాని ఎలా కాగలడు. అందుకే మనం ఇట్లు దుఆ చేస్తుండవలెను. ఓ అల్లాహ్! మాకు నీ సామీప్యం ప్రసాదించుము. మా

దుఆలు ఆమోదించబడుటకు అనుగ్రహించుము.

దైవ హక్కులు, ప్రజల హక్కుల వైపు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో పదే పదే సూచించెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు ఉపదేశించారు. పవిత్ర ఖుర్ఆన్‌లో ఏడు వందల ఆదేశాలు గలవు. మరో చోట ఏడు వందల కంటే అధిక ఆదేశాలు ఉన్నాయని కూడ పేర్కొనారు. మనం రమజాన్‌లో పవిత్ర ఖుర్ఆన్ పఠించినప్పుడు సహజంగానే ఆయా ఆదేశాలను కూడ అన్వేషింతుము. ఆదేశాలను అన్వేషించినప్పుడు వాటిని ఆచరించుటకు కూడ ప్రయత్నించువారమగుదుము. ఇదే ఒక నిజమైన అభిమాని కర్తవ్యం.

అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. విశ్వాసం మరియు సత్కర్మలు కలిసి (బండి చక్రాల వలె) నడుస్తాయి. అల్లాహ్ తఆలా మీద విశ్వాసం మరియు అతని ఆదేశాలను అచరించిన వ్యక్తి దేవుని మిత్రుడగుతాడు. దేవునితో మిత్రుత్వం ఏర్పడినప్పుడు అతనికి దేవుని సామీప్యం కూడ లభించును. అనంతరం ఆ సామీప్యంలో ముందుకే కొనసాగును. ఇదేదో ఒక చోట ఆగిపోయే సామీప్యం కాదు. ఈ సామీప్యం వలన అల్లాహ్ తఆలా దుఆలను కూడ ఆమోదించును. కావున రమజాన్‌లో ఈ ప్రామాణికాన్ని పొందుటకు మనం ప్రయత్నించవలెను. దుఆల ఆమోదం కొరు అల్లాహ్ తఆలా కొన్ని నియమాలను విధించెను. వాటిలో మొదటిది ఏమనగా అతని దాసునిగా కొనసాగవలెను, స్వచ్ఛమైన రీతిలో అతణ్ణి ప్రార్థించవలెను. సర్వ శక్తులకు మూలం అతడేనని భావించవలెను, బూటకపు దేవుళ్లను నమ్మవద్దు, లేనిచో ఇది అన్యారాధన వైపు తీసుకెళ్లును. అన్నిటికంటే గొప్ప విషయమేమనగా అల్లాహ్ తఆలాతో అతని కరుణ, దయను యాచించవలెను, అతని ఆదేశాలను పాటించుటకు ప్రయత్నించవలెను.

సత్కార్యాలను ఆచరించాలని అనేక చోట్ల మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు బోధించారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కూడ మనకు పదే పదే ఈ విషయాన్ని సూచించారు. బైఅత్ ప్రతిజ్ఞ పది నిబంధనాలలో అధికంగా అల్లాహ్ హక్కులు మరియు ప్రజల హక్కుల గురించే గలవు. కనుక మనం ఇటు వైపు దృష్టి సారించవలెను. ఇలా మనం చేసినప్పుడు నిశ్చయంగా అల్లాహ్ తఆలా మన స్నేహితుడు, మిత్రుడగుతాడు. అతడు మన దుఆలను వింటాడు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. అసహనాన్ని ప్రదర్శించని, నేను సుదీర్ఘ కాలం నుండి దుఆలు చేశాను కాని అల్లాహ్ తఆలా ఆదమోదించడం లేదని అనని ప్రజల దుఆలను అల్లాహ్ తఆలా ఆమోదిస్తాడు. ఇది అవిశ్వాసమని, ఇది అల్లాహ్ తఆలా నుండి దూరం చేయునని ఉపదేశించారు.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించారు. ఇది ఇద్దరు మిత్రుల సమస్య. మిత్రుడు ఒకసారి తన మిత్రుని మాటను వింటాడు మరొక్కసారి తన పంథం నెగ్గించుకుంటాడు. ఇదే విధంగా దేవుడు వ్యవహరిస్తాడు. బాహ్యారూపంలో దేవుడు ఒక విశ్వాసి దుఆను రద్దు చేసినప్పుడు వాస్తవానికి అందులో కూడ అతని హితం దాగి ఉంటుంది. వారు (అ) ఇట్లనిరి. దేవుని ఉనికి పట్ల నిదర్శనమేమి అంటూ నా దాసులు నా గురించి ప్రశ్నించినప్పుడు దానికి సమాధానమేమనగా నేను చాలా సమీపంలో ఉన్నాను. ఏవో పెద్ద పెద్ద నిదర్శనముల అవసరం లేదు. అతి సులభంగా నా ఉనికి పట్ల నిదర్శనం రుజువగుతుంది. ఆ నిదర్శనం ఏమనగా దుఆ చేయువాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని దుఆను వింటాను, నా సువార్తవాణితో అతనికి సఫల శుభవార్తనందిస్తాను. పవిత్ర ఖుర్ఆన్‌లో

గల సూక్తి يُؤْمِنُونَ بِالْغَيْبِ అనగా 'ధర్మ నిష్ఠాపరులు కంటికి కనబడని శక్తిని విశ్వసిస్తారు' ను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చాలా చక్కగా విశ్లేషించారు. ఇట్లనిరి. ఘైబ్ కూడ దేవుని నామమే. ఇట్లనిరి. దేవుడు ఉన్నాడని, అతనికి అనంత లక్షణాలు గలవని ప్రతి దుఆ కంటే ముందు నమ్మకముండవలెను. ఈ నమ్మకంతో ముందుకు వెళ్లినప్పుడు మాత్రమే మీకు దుఆ నిజమైన జ్ఞానం కలుగును. రమజాన్‌లో కేవలం నమాజుల వైపు దృష్టి ఏర్పడుట సరిపోదు. అహ్మదీయులు నమాజుల వైపు చాలా శ్రద్ధ కలిగి ఉండుట అల్లాహ్ తఆలా అనుగ్రహమే. కాని ఇంకా కొంత కొరత గలదు.

కనుక మనం ఈ రమజాన్‌ను మన ప్రార్థనల ప్రామాణికాన్ని పెంచే విధంగా చేయవలెను, మనకు దైవ సామీప్యం అందించునదిగా చేయవలెను. తద్వారా మనం అల్లాహ్ తఆలా ప్రత్యేక దాసులం కాగలము. మనం మన ప్రార్థనలను సజీవంగా ఉంచుతామని మనం ఈ రమజాన్‌లో ప్రతిజ్ఞ చేయవలెను. ఇందుకు అల్లాహ్ తఆలాతో దుఆ కూడ చేయవలెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇప్పటికే చిక్కుకున్న ఆపద కంటే మున్ముందు రాబోతున్న ఆపద నుండి రక్షించుటకు దుఆ ఎంతో ఎక్కువ ఉపయోగపడుతుంది. ఓ అల్లాహ్ దాసులారా! మీరు తప్పకుండా దుఆను అలవాటును చేసుకోండి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రమజాన్ మాసంలోనే ఆపదలు లేదా కష్టాలు రావు. వివిధ సమయాలలో సంభవిస్తుంటాయి. అందుకే అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. కష్టం వచ్చినప్పుడు మాత్రమే మీరు దుఆ చేయకండి. ఇంకా సంభవించని కష్టాల నుండి రక్షించుటకు కూడ దుఆ సహకరించునని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారు. అందుకే ఎల్లప్పుడు దుఆ చేస్తుండవలెను.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీ దేవుడు ప్రతి రాత్రి సమీప ఆకాశం వరకు వస్తుంటాడు, రాత్రి మూడవ భాగం మిగిలి ఉన్నప్పుడు అల్లాహ్ తఆలా ఇట్లు ప్రకటిస్తాడు. ఎవరైనా నన్ను పిలిచినచో నేను అతనికి సమాధానమిత్తును, నన్ను యాచించిన వానికి ప్రసాదింతును, ఎవరైనా నాతో క్షమాపణ కోరినచో నేను అతణ్ణి క్షమింతును. ఇది కేవలం రమాజన్‌కే పరిమితం కాదు. ఇది సాధారణ విషయం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. బాధల కాలంలో అల్లాహ్ తఆలా అతని దుఆలను ఆమోదించాలని కోరుతున్న వ్యక్తి సుఖ శాంతుల కాలంలో అధికంగా దుఆ చేయవలెను. ఈ విషయాలు చాలా అనివార్యమైనవి. అల్లాహ్ తఆలాతో మనకు దృఢ సంబంధం ఉండవలెను.

ఒక కథనంలో ఇట్లు గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉదేశించారు. దాసుని అంచనా ప్రకారం అతనితో నేను వ్యవహరిస్తాను. దాసుడు నన్ను గుర్తు చేసుకున్నప్పుడు నేను అనతికి తోడుగా ఉంటాను. అతడు నన్ను మనసులో గుర్తు చేసుకున్నప్పుడు నేను మనసులో అతనిని గుర్తు చేసుకుంటాను. నా గురించి అతడు సమావేశంలో ప్రస్తావించినప్పుడు అంతకంటే ఉత్తమ సమావేశంలో నేను అతణ్ణి ప్రస్తావింతును. అతడు నా వైపు ఒక జానెడు వచ్చినచో నేను అతని వైపు ఒక మూరెడు వస్తాను, అతడు నా వైపు ఒక మూరెడు వచ్చినచో నేను అతని వైపు రెండు మూరెళ్లు వస్తాను. అతడు నా వైపు నడుచుకుంటూ వచ్చినచో నేను అతని వైపు పరుగెత్తుకంటూ వత్తును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఎల్లప్పుడు అల్లాహ్ తఆలాను స్మరించుటకు ప్రతి అహ్మదీ కృషి చేయవలెను. మన ప్రతి కర్మ, పని మన ఆడుగు దేవుని వైపు వెళ్లేటట్లు ఉండవలెను. ఒక కథనంలో ఇట్లు ప్రస్తావన

గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. జున్నూన్ అనగా హజ్రత్ యూనుస్ (అ) చేప కడుపులో ఇట్లు దుఆ చేసిరి. لَآ اِلٰهَ اِلَّآ اَنۡتَ سُبۡحٰنَكَ اِنِّیۡ كُنۡتُ مِنَ الظّٰلِمِیۡنَ అనగా "నీకు తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. నీవు పవిత్రుడవు. నిశ్చయంగా నేను అన్యాయులలో వుంటిని".

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దాసుల పట్ల అల్లాహ్ తఆలా దయగలవాడు, అతడు స్వయంగా దాసులకు దుఆలను నేర్పించాడు. పవిత్ర ఖుర్ఆన్‌లో వివిధ దుఆలు నేర్పించబడెను. మనం దుఆలు చేయవలెననే అవి బోధించబడెను. అల్లాహ్ తఆలా తప్పక వాటిని ఆమోదిస్తాడు. కాని మొదట మనం అతని హక్కును చెల్లించు షరతు విధించబడెను.

ఈ దుఆ గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. తఖ్దీర్ (నిర్ణయం)ను అల్లాహ్ తఆలా మారుస్తాడని దీనితో ఒక పాఠం లభిస్తుంది. రోధించుట, పశ్చాత్తాపపడుట, దానములు చేయుటను హజ్రత్ యూనుస్ (అ) జాతి అవలంభించెను. కావున నేరంపై విధించిన శిక్ష కూడ రద్దు చేయబడుతుంది. ఆపద సంభవించకముందే దుఆ చేయువారు, ఇస్తిగ్ఫార్ పఠించువారు, దానములు చేయువారిని అల్లాహ్ తఆలా కరుణిస్తాడు. వారిని శిక్ష నుండి రక్షిస్తాడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. గత కొద్ది రోజుల క్రితం నేను దుఆ గురించి పిలుపు ఇచ్చి ఉంటిని. అందులో ఇస్తిగ్ఫార్ గురించి కూడ సూచించితిని. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇస్తిగ్ఫార్ ఒక ఢాలు. దీని వైపు కూడ శ్రద్ధ వహించండి. తరచుగా ఇస్తిగ్ఫార్ చదవండి. హృదయ పూర్వకంగా దుఆలు చేయండి. రమజాన్ తర్వాత కూడ దుఆలు, సత్కార్యాలను కొనసాగించుటకు కృషి చేయండి. అనంతరం అల్లాహ్ తఆలా మన వైపు ఎలా పరుగెత్తుకుంటూ వస్తాడో, మమ్ములను తన శరణంలోకి ఎలా తీసుకొంటాడో చూడండి.

హుజూరె అన్వర్ దుఆల వైపు పిలుపునిస్తు ఇట్లనిరి. ప్రస్తుతం ప్రపంచంలో కొన్ని చోట్ల పరిస్థితుతు కఠినంగా ఉన్నాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్, అల్‌జీరియా మొదలగు మరియు ఆఫ్రీకాలోని దేశాలలో కొన్ని వర్గాలు ఆక్రమించుకొని ఉన్నాయి. లేదా ఆయా వర్గాల ద్వారా దాడులు జరుగుతుంటాయి. ప్రభుత్వాలు కూడ వాటితో భయపడి వాటి మాటలను ఒప్పుకుంటాయి. ఓ అల్లాహ్! ఈ క్రూరుల నుండి మమ్ములను రక్షించుము! అని మనం దుఆ చేయవలెను. ఈ విధంగా మనం దుఆ చేసినప్పుడు అల్లాహ్ తఆలా తప్పక ఒక గొప్ప విప్లవం సృష్టించును.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. శుభమును పొందుటకు అత్యంత సమీప మార్గం దుఆయే. దుఆకు కావలసిన పూర్తి నియమాలు ఇట్లు గలవు. అందులో దుఃఖం ఉండవలెను, ఆవేదన, విన్నపం ఉండవలెను. దుఆల వైపు మనం చాలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. దుఆలను ఆమోదించు రమజాన్‌గా ఈ రమజాన్‌ను మనం మార్చుకోవలెను. తమలో శాశ్వత పవిత్ర మార్పు ఏర్పరచుకోవలెను. సకల శత్రువులు, క్రూరుల నుండి అల్లాహ్ తఆలా మమ్ములను రక్షించుగాక!

اَلۡحَمۡدُ لِلّٰهِ نَحۡمَدُهٗ وَنَسۡتَعِيۡنُهٗ وَنَسۡتَغۡفِرُهٗ وَنُؤۡمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيۡهِ۔ وَنَعُوۡذُ بِاللّٰهِ مِنۡ شُرُوۡرِ اَنۡفُسِنَا وَمِنۡ سَيِّئَاتِ اَعۡمَالِنَا۔ مَنۡ يَّهۡدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنۡ يُّضۡلِلۡهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشۡهَدُ اَنۡ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشۡهَدُ اَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاۡمُرُ بِالۡعَدۡلِ وَالۡاِحۡسَانِ وَاِيۡتَآءِ ذِي الۡقُرۡبٰى وَيَنۡهٰى عَنِ الۡفَحۡشَآءِ وَالۡمُنۡكَرِ وَالۡبَغۡيِ۔ يَعِظُكُمۡ لَعَلَّكُمۡ تَذَكَّرُوۡنَ۔ اُذۡكُرُوا اللّٰهَ يَذۡكُرۡكُمۡ وَادۡعُوۡهُ يَسۡتَجِبۡ لَكُمۡ وَلَذِكۡرُ اللّٰهِ اَكۡبَرُ۔